పెండింగ్ జీతాలివ్వాలి

విద్యానగర్, మార్చి 28: ప్రభుత్వ దవాఖాన కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని శుక్రవారం ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయూసీసీ) ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ప్రజా భవన్‌లో వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా టీయూసీసీ జాతీయ కమిటీ సభ్యుడు, ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బండారి శేఖర్ మాట్లాడుతూ, కార్మికుల పెండింగ్ జీతాల గురించి ఏజిల్ సంస్థ కాంట్రాక్టు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టనట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. తప్పని పరిస్థితుల్లో సమ్మె నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని, ఏప్రిల్ 4 నుంచి కార్మికులు పనులు బంద్ పెట్టి సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు.

IN THE COURT OF HON'BLE PRL. DISTRICT JUDGE AT KARIMNAGAR
O.S. No. 25 OF 2019
BETWEEN:
Smt. Syeda Azgari Begum and 7 others ...Plaintiffs
AND
Vasalamarri Rajender and 49 others ...Defendants
To,
D-44. Vasalanarri Suresh, S/o. Venakteshwar Rao, aged about 60 years, Occ: Purohit, R/o H.No. 1-4-130, Brahmana Veedhi, Karimnagar.
D-45. Bolledla Sujatha, W/o Madhusudan: Reddy, aged 51 years, Occ House hold, R/o. H No. 8-6-434/A/1, Kothirampur, Karimnagar.
D-46. Kasam Gopal Reddy, S/o. Bhoom Reddy, aged 40 years, Occ: Govt Employee, R/o H.No 1-4/2, Munjampalli Village of Manakondur Mandal of Karimnagar Distict.
D-47. Dasari Savitha, W/o Gajarla Ravinder, aged about 36 years, Occ Govt. Employee, R/o. H.No 3-67, Bommanapalli Village of Chigurumamidi Mandal of Karimnagar District.
Whereas the plaintiffs have fied the set Suit against you and others, for declaration of title and possession and mandatory injunction in respect of the suit land bearing survey no. 836/C admeasuring Ac.2-10 gts situated at Kothirampur locality of Karimnagar.
Therefore you are hereby directed to appear in person or through a pleader on 11 04-2025 at 10 30 AM. In default the matter will be heard and determined in your absence
//By Order Of the Court//
Sd/- **M. RAMAKRISHNA CHARY**
Advocate for the Plaintiffs/Karimnagar

IN THE COURT OF HON'BLE PRL. DISTRICT JUDGE AT KARIMNAGAR
O.S. No. 25 OF 2019
BETWEEN:
Smt. Syeda Azgari Begum and 7 others ...Plaintiffs
AND
Vasalamarri Rajender and 49 others ...Defendants
To,
D-36. Bolledla Madusudhan Reddy, S/o Thirupathi Reddy, aged about 51 years, Occ: Business, R/o H.No. 8-6-434/1, Kothirampur, Karimnagar.
D-39. Takur Vijay Singh, S/o Takur Ram Kishan Singh, aged about 38 years, Occ: Pvt. Employee.
D-40. Takur Vikram Singh, S/o. Takur Ram Kishan Singh, 36 years, Occ: Pvt. Employee, R-39 & R-40 are R/o H.No. 8-7-34, Kothirampur, Karimnagar.
Whereas the plaintiffs have fied the set Suit against you and others, for declaration of title and possession and mandatory injunction in respect of the suit land bearing survey no. 836/C admeasuring Ac.2-10 gts situated at Kothirampur locality of Karimnagar.
Therefore you are hereby directed to appear in person or through a pleader on 11 04-2025 at 10 30 AM. In default the matter will be heard and determined in your absence
//By Order Of the Court//
Sd/- **M. RAMAKRISHNA CHARY**
Advocate for the Plaintiffs/Karimnagar

నమస్తే తెలంగాణ CLASSIFIED

HOUSE FOR SALE



★**కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును,** కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం–1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337565

VEHICLE FOR SALE

★**MARUTHI SWIFT vxi,** bs6, Model: 2021, Vehicle No: TS23E5259, Contact: INDUSIND Bank. Cell: 87905 45692.
NTK-000

CHANGE OF NAME

Vengali Sravanthi W/o. Javvaji Venkatesh S/o. Vengali Ramulu, Mother Name Vengali Latha, H.No. 4-70, Nimmapalli, Konaraopet (Old Name) My Surname & Address Changed to **Javvaji Sravanthi W/o. Javvaji Venkatesh Goud,** H.No. 7-39/4, V/o. Satrajupalle, Vemulawada Mandal Rajanna Sircilla Dist.T.S. (New Name)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

చెక్కుల పంపిణీ

చొప్పదండి, మార్చి 28: చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని 81 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ముకరంపుర, మార్చి 28: సబ్ స్టేషన్ మెయింటనెన్స్, డీటీఆర్‌ల పనులు చేపడుతున్నందున శనివారం నగరంతో పాటు కొత్తపల్లి మండలంలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్–2, కరీంనగర్ రూరల్ ఏడీఈలు లావణ్య, రఘు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఉదయం 10నుంచి 11గంటల వరకు విద్యానగర్, బీరప్ప కమాన్, కొత్త యాస్వాడ, ఇండస్ట్రీయల్ ఏరియా, వెంకటేశ్వర కమాన్, ఉదయం 8నుంచి 11.30 గంటల వరకు ఎలగందుల, ఆసిఫ్ నగర్, బావుపేట, గ్రానైట్ ఇండస్ట్రీస్, ఉదయం 10 నుంచి 11గంటల వరకు వాసుదేవ కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, మార్చి 28 : రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఉపాధి పొందేందుకు జిల్లాలోని నిరుద్యోగ ఎస్టీ యువత దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజనాభివృద్ధి సంస్థ అధికారి జనార్ధన్ తెలిపారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు ఔత్సాహికులైన వారు http;tgobmmsnew.cgg.gov.in వెబ్‌సైట్‌లో తమ వివరాలు ఏప్రిల్ 5లోగా అప్‌లోడ్ చేయాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు.

పాస్టర్ మృతిపై విచారణ జరుపాలి

గంగాధర, మార్చి 28 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి వద్ద రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ మృతి అనుమానాలకు తావిస్తున్నదని ఏఐటీసీసీ జిల్లా అధ్యక్షుడు ప్యాట యాదిప్రకాశ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

పోరు గర్జన పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణచౌక్, మార్చి 28: దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలనే డిమాండ్‌తో ఏప్రిల్ 2న ఢిల్లీలో చేపట్టనున్న బీసీల పోరు గర్జన పోస్టర్‌ను శుక్రవారం తెలంగాణ చౌక్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ ఆవిష్కరించారు. బీసీలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన పోరు గర్జన సభలో ఉమ్మడి జిల్లా నుంచి అధిక సంఖ్యలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలీ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ నాయకులు రాజు, తిరుపతి, శ్రీనివాస్, నరేందర్ పాల్గొన్నారు.

ఇసుక వాహనం పట్టివేత

గన్నేరువరం, మార్చి 28: ఇసుక అక్రమంగా తరలిస్తున్న టెంపో వాహనాన్ని గన్నేరువరం పోలీసులు పట్టుకున్నారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా సిద్దిపేటకు ఇసుక తరలిస్తుండగా, వాహనాన్ని గుండ్లపల్లి వద్ద శుక్రవారం పట్టుకొని సీజ్ చేసి డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పీడీఎస్ బియ్యం..

గన్నేరువరం, మార్చి 28: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మండలంలోని గుండ్లపల్లి వద్ద పట్టుకున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. కరీంనగర్ చుట్టుపక్కల నుంచి సేకరించిన సుమారు 17క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న అశోక్ లేలాండ్ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కుడికాల సదానందంకు డాక్టరేట్

కమాన్‌చౌరస్తా, మార్చి 28 : శాతవాహన విశ్వవిద్యాలయంలో సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీని పరిశోధక విద్యార్థి కుడికాల సదానందంకు అందజేశారు. 'సెర్చ్ ఫర్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ : గ్రీన్ సింథసిస్ ఆఫ్ నావెల్ సైక్లిక్ కాంపౌండ్స్' అనే అంశంపై ఆయన పరిశోధన చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ సురేశ్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

కామర్స్ విభాగంలో బైరి శ్రీనివాస్‌కు

శాతవాహన విశ్వవిద్యాలయంలో కామర్స్ విభాగంలో డాక్టరేట్ డిగ్రీని పరిశోధక విద్యార్థి బైరి శ్రీనివాస్‌కు అందజేశారు. 'కన్స్యూమర్ బిహేవియర్ టు వర్డ్స్ ఆన్లైన్ మార్కెటింగ్ : స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్' అంశంపై ఆయన పరిశోధన చేసినట్లు డాక్టరేట్ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ సురేశ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి

- కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇవ్వాలి
- కలెక్టర్ పమేలా సత్పతి


మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, మార్చి 28 : ఐకేపీ ఆధ్వర్యంలో జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని, కేంద్రాలను 49 నుంచి 150కి పెంచుతున్న క్రమంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సమీక్షా సమావేశం నగరంలోని స్వశక్తి భవన్‌లో శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ఏఈవోలు, ఏపీఎంలు కేంద్రాల నిర్వాహకులకు కొనుగోళ్ల అంశంలో మండలాల వారీగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తేమ యంత్రాలు సమకూర్చాలని, రైతులకు అన్ని వసతులు కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల నమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని, ధాన్యం రకాలు, నిర్దిష్ట ప్రమాణాలు, తదితర వివరాలు తెలిపే ఫ్లెక్సీ బ్యానర్ కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు. వచ్చే ఏడాది స్త్రీనిధి రుణాలకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలని, అర్హత ఉన్న ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రుణాలు అందజేయాలని స్పష్టం చేశారు. బ్యాంకు లింకేజీ రుణాలు పెంచాలని, లింకేజీ రుణాల నివేదికలు ప్రతి రోజు తనకు పంపించాలని ఆదేశించారు. రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం సిద్ధం చేసే అంశంపై చర్చించారు. సమీక్షలో డీఆర్‌డీవో శ్రీధర్, ఏడీఆర్‌డీవో సునీత, డీపీఎంలు తిరుపతి, ప్రవీణ్, స్త్రీనిధి అధికారి రవికుమార్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా యూడీఐడీ కార్డుల ప్రక్రియ

విద్యానగర్, మార్చి 28: దివ్యాంగులకు యూడీఐడీ కార్డుల జారీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని యూడీఐడీ కార్డుల వైద్య పరీక్షల విభాగాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇదివరకే సదరం సర్టిఫికెట్ ఉన్న వారు యూడీఐడీ కార్డుకు దరఖాస్తు చేయవలసిన, వైద్య పరీక్షలకు హాజరు కావాల్సిన అవసరం లేదని తెలిపారు. సదరం లేని వారు మాత్రమే ఆన్‌లైన్‌లో లేదా మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వారికి నిర్దిష్ట సమయం, రోజున వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీన, డీఆర్డీవో శ్రీధర్ పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణలోనే మట్టి డంపింగ్-షిఫ్టింగ్!

బస్టాండ్‌లో నిల్వ చేసిన మట్టిని జేసీబీతో తరలిస్తున్న అక్రమార్కులు

మానకొండూర్ రూరల్, మార్చి 28: నేషనల్ హైవే పనుల పేరిట అక్రమార్కులు బహిరంగంగా మట్టి పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జేబులు నింపుకొంటున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో గురువారం రాత్రి దాదాపు 10 టిప్పర్ల మట్టి డంప్ చేశారు. తెల్లవారే సరికి జేసీబీ, ట్రాక్టర్ల సాయంతో అక్కడి నుంచి తరలించారు. బస్టాండ్‌కు సమీపంలో దూరంలోనే తహసీల్ కార్యాలయం, కూతవేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ అక్రమార్కులు తమ దందా జోరుగా కొనసాగిస్తుండడంపై స్థానికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఖాదరగూడెం, ముంజంపల్లి, రాఘవాపూర్, గట్టుదుద్దెనపల్లి, వెల్లి, ముంజంపల్లి కెనాల్ మట్టిని, చెరువుల్లో ఉన్న మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. గతంలో సెలవు దినాలకే పరిమితమైన ఈ దందా క్రమంగా నిత్యం సాగుతున్నదని, ఇకనైనా మట్టి రవాణాకు అడ్డుకట్ట వేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సహకార సంఘాల సేవలు వినియోగించుకోవాలి

చిగురుమామిడి, మార్చి 28: సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి సూచించారు. మండల కేంద్రంలో సింగిల్ విండో అర్ధ వార్షిక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, త్వరలోనే అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. అర్ధ వార్షిక నివేదికను సీఈవో నర్సయ్య సమావేశంలో చదివి వివరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, స్వామి, రాజయ్య, శ్రీధర్ రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్ రవీందర్ రెడ్డి, డీసీవో కార్యాలయ సీనియర్ ఇన్‌స్పెక్టర్ వనజ, రైతులు, సహకార కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్ వార్షిక సర్వసభ్య సమావేశం

చొప్పదండి, మార్చి 28: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి 74వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం సంఘ కార్యాలయంలో పర్సన్ ఇన్‌చార్జి లక్ష్మణాచారి అధ్యక్షతన నిర్వహించారు. 2023–24 సంవత్సరం వార్షిక నివేదికను సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి చదివి సభ్యులకు వినిపించారు. ఈ సందర్భంగా పర్సన్ ఇన్‌చార్జి లక్ష్మణాచారి మాట్లాడుతూ, 2023–24 సంవత్సరానికి గానూ వాటాధనంపై 10 శాతం డివిడెండ్ శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సొసైటీ సిబ్బందికి నెల జీతం బోనస్‌గా ఇవ్వాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం, రిటైర్డ్ జిల్లా సహకార అధికారి గుర్రం ఇంద్రసేనా రెడ్డి, మాజీ డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి, నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, బండారి మల్లయ్య, కొన్న తిరుపతి రెడ్డి, సత్తు నర్సయ్య, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దక్షిణాదికి అన్ని రంగాల్లో అన్యాయం

తెలంగాణచౌక్, మార్చి 28 : దక్షిణ భారత దేశానికి అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతున్నదని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటివ్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ పేర్కొన్నారు. నగరంలోని ఫ్రంట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్తరాది పెత్తనం దక్షిణ భారతదేశం మీద ఉండరాదని అనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేట్స్ అండ్ మైనార్టీస్ అనే గ్రంథంలో వివరించారని తెలిపారు. ఏప్రిల్‌లో దక్షిణ భారత దేశం అంశంపై హైదరాబాద్‌లో మేధావులతో సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కిషన్, వెంకటేశ్, శ్రీధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్ష విజయవంతం చేయాలి

హుజూరాబాద్ టౌన్, మార్చి 28: ఈనెల 31న ఢిల్లీలో బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా, అదే రోజు హుజూరాబాద్‌లో ప్రారంభిస్తున్న రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని యూత్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ కోరారు. జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేసిన తీర్మానం, పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా జక్కని సంజయ్ పోరాటం చేస్తున్నారని తెలిపారు.

పండుగలు స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలి

హుజూరాబాద్ టౌన్, మార్చి 28: రాబోయే ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి పండుగలను కుల మతాలకతీతంగా స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ సూచించారు. శుక్రవారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో హుజూరాబాద్ టౌన్ సీఐ తిరుమల్ గౌడ్, పీస్ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి పొదుపుతోనే సమాజానికి భవిష్యత్తు

కలెక్టరేట్, మార్చి 28: నీటి పొదుపుతోనే సమాజానికి భవిష్యత్తు ఉంటుందని, ఇష్టారాజ్యంగా వినియోగిస్తే రానున్న రోజుల్లో కరువు కాటకాలు సంభవించడం తథ్యమని సహాయ స్వచ్ఛంద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్‌కమల్ తెలిపారు. ఈ వేసవిలో నగరంలో రోజురోజుకూ తీవ్రమవుతున్న నీటి ఎద్దడిని తట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో, శుక్రవారం కోతిరాంపూర్‌లోని పోచమ్మవాడలో సదస్సు నిర్వహించారు. అవసరానికి మించి నీటిని వినియోగించకూడదని సూచించారు. ఇళ్లల్లో ఉపయోగించిన నీటిని ఇంకుడు గుంతలు నిర్మించుకుని వాటిలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పోచమ్మవాడ పరిసరాల్లోని పలు కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

వైరస్‌తో కోళ్లు మృతి

గంగాధర, మార్చి 28 : మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ కోళ్ల ఫారంలో వైరస్‌తో కోళ్లు మృతి చెందాయి. అయితే ఇది బర్డ్‌ఫ్లూ కాదని, ఇతర కోళ్ల ఫారాలకు వ్యాపించే ఆస్కారం లేదని కోళ్ల ఫారం యజమాని తెలిపారు. వైరస్‌తో 150 వరకు మాత్రమే కోళ్లు మృతి చెందాయని ఫారం యజమాని పేర్కొనగా, దాదాపు మూడు వేల వరకు కోళ్లు మృతి చెందాయని గ్రామస్తులు తెలిపారు. కాగా వెటర్నరీ డాక్టర్ సందీప్‌రెడ్డిని వివరణ కోరగా తాను శిక్షణలో ఉన్నానని, విషయం తన దృష్టికి రాలేదని, సిబ్బందిని పంపించి విషయం తెలుసుకుంటామని పేర్కొన్నారు. కోళ్లు మృతి చెందిన విషయం మీడియాకు తెలియడంతో వెటర్నరీ అధికారులు కోళ్లఫారానికి వెళ్లి పరిశీలించగా, అప్పటికే ఫారం యజమాని చనిపోయిన కోళ్లను తరలించినట్లు తెలిసింది. అధికారులు విచారణ చేసి వైరస్ విషయం తేల్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కుక్క, కోతి దాడిలో ఇద్దరికి గాయాలు

శంకరపట్నం, మార్చి 28: మండలంలోని రెండు గ్రామాల్లో కుక్క, కోతి దాడిలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎరడపల్లి గ్రామంలో లహరి అనే బాలికపై ఉదయం కుక్క దాడి చేసి గాయపరిచింది. అలాగే మొలంగూర్ గ్రామంలో నరసింహస్వామి అనే వృద్ధుడు ఇంటి ఆవరణలో ఉండగా కోతి దాడి చేసి గాయపరిచింది. వీరు మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి రాగా, చికిత్స అందించినట్లు వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. కాగా మండలంలో కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

'నవోదయ'లో ఉత్సాహంగా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డే

చొప్పదండి, మార్చి 28: పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ముఖ్య అతిథిగా కరీంనగర్ రూరల్ ఏసీపీ ఎన్ శుభం ప్రకాశ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వాలీబాల్ మ్యాచ్ ప్రారంభించిన ఆయన, కొంత సేపు ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్‌లు, సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. కార్యక్రమంలో సీఐ ప్రకాశ్ గౌడ్, ఎస్ఐ సురేందర్, ప్రిన్సిపాల్ మంగతాయారు, వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేకొండ సంత వేలం

చిగురుమామిడి, మార్చి 28: రేకొండ గ్రామంలో వారసంతకు శుక్రవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఇందుర్తి గ్రామానికి చెందిన తోట బాలయ్య 70,700 రూపాయలతో వేలం పాటను దక్కించుకున్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు, ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్, కారోబార్ పీరల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చిగురుమామిడి, మార్చి 28: బొమ్మనపల్లి గ్రామంలో కొంకట మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ అందే స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మీరెడ్డి పరామర్శించారు. ఇక్కడ సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోలి బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

మరో రెండు రోజులే..

- తరుముతున్న గడువు
- ప్రారంభంకాని సీసీ రోడ్ల పనులు
- పట్టింపులేని యంత్రాంగం
- నిధులు మురిగిపోయే ప్రమాదం

కలెక్టరేట్, మార్చి 28 : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన అంతర్గత రహదారుల నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరో రెండు రోజులు మాత్రమే గడువున్నా, అత్యధిక పనులు ప్రారంభించకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నది. మరో వైపు రహదారుల నిర్మాణానికి కేటాయించిన నిధులు వెనుక్కువెళ్లే ప్రమాదం ఉండగా, ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది.

జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 825 సీసీ రోడ్లు మంజూరు కాగా, వీటికి రూ.55కోట్లు కేటాయించారు. వీటిని ఈనెల 31లోగా పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు జిల్లాలో 625 పనులు మాత్రమే ప్రారంభించారు. వీటిలో 364 పనులు పూర్తయ్యాయి. ఇంకా 261 కొనసాగుతున్నాయి. మరో 200 సీసీ రోడ్ల పనులు ఇప్పటికీ మొదలే పెట్టలేదు. గ్రామాల్లో చేపట్టే అంతర్గత రహదారులు, భవనాల నిర్మాణ పనులు సాధారణంగా వేసవికి ముందే ప్రారంభిస్తారు. ఇంకా మిగిలిపోతే ఆర్థిక సంవత్సరం ముగింపులో వాటికి అనుమతులు మంజూరు చేస్తారు. సీసీ రోడ్ల నిర్మాణ

సైదాపూర్ మండలం దుద్దెనపల్లిలో చేపట్టిన సీసీ రోడ్డు (ఫైల్)

పనులు గుత్తేదారులు హాట్‌కేకులుగా భావిస్తారు. వాటి కోసం పోటీ పడతారు. అయితే, గతేడాది నుంచి మాత్రం గుత్తేదారులు ముందుకు రావడం లేదని తెలుస్తున్నది. ఉపాధి నిధులతో చేపట్టే పనులకు బిల్లులు సకాలంలో రాకపోవడం, అడ్డగోలుగా మామూళ్లు ఇవ్వాల్సి రావడంతోపాటు, చేపట్టిన పనులకు జీఎస్టీ, గ్రామాల్లోని చిన్నా, చితక నాయకులకు ఎంతో కొంత ముట్టజెప్పాల్సి రావడంతో ఇక మిగిలేది ఏమీ లేకపోవడంతో, వాటిపై ఆసక్తి చూపడం లేదని తెలుస్తున్నది. ఇంతా చేస్తే గ్రామాల్లో రోడ్లపై నుంచి వెళ్లే కేజ్‌వీల్ ట్రాక్టర్లతో రోడ్లు ధ్వంసమవుతుంటే, ఆ బాద్నామ్ తమపైకి వస్తుందనే భయంతో పనులకు మొగ్గుచూపడం లేదని గుత్తేదారులు పేర్కొంటున్నారు. జరుగుతున్న పనులపై కూడా క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లేక వాటి నాణ్యతపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తుండగా, ఇంకా ప్రారంభించని పనులపై కూడా అధికారులు పట్టింపులేనట్లు వ్యవహరిస్తుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యమని పదే పదే ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వ నేతలు, ఆచరణలో శ్రద్ధ చూపకపోవడంతోనే ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

త్వరగా పూర్తి చేస్తాం

ప్రస్తుతం సీసీ రోడ్ల పనులు కొనసాగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు వంద శాతం పూర్తికి కృషి చేస్తాం. ఎక్కడా నాణ్యత లోపం లేకుండా సంబంధితాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

-శ్రీధర్, డీఆర్‌డీవో(కరీంనగర్)

రంజాన్ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

చొప్పదండి, మార్చి 28: మండల కేంద్రంలో ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ముస్లింలు రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్‌కుమార్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కార్పొరేషన్, మార్చి 28: ఎల్ఆర్ఎస్ 25 శాతం డిస్కౌంట్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో శుక్రవారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆన్‌లైన్ సైట్ విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తితే ఆందోళన చెందవద్దని, అధికారులు సహకరిస్తారని చెప్పారు.

నేడు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు

ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో రెండు రోజులే గడువు ఉండడంతో ఆస్తి పన్నుల చెల్లింపు కోసం శనివారం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నుల చెల్లింపు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు రాత్రి 9 గంటల వరకు పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, నగరంలోని వార్డు కార్యాలయాలు కూడా రాత్రి 7 గంటల వరకూ పనిచేస్తాయని, నగర ప్రజలు ఆయా ప్రాంతాల్లో తమ ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ చెల్లించి సహకరించాలని కోరారు.

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక పండుగలు

ముస్లిం సోదరుడికి ఖర్జూరా తినిపిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ బాలాగౌడ్

గంగాధర, మార్చి 28: భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు నిలుస్తాయని గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, తహసీల్దార్ అనుపమ, సబ్ రిజిస్ట్రార్ అబ్జల్‌నూర్ ఖాన్ పేర్కొన్నారు. రంజాన్‌ను పురస్కరించుకొని గంగాధర మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం తరపున శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పీఏసీఎస్ చైర్మన్, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో సబ్ రిజిస్ట్రార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఖర్జూరా తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినయ్‌కుమార్, మాజీ సర్పంచ్ మహేశుని ఈశ్వరయ్య, నాయకులు సామంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్టీసీ హాస్పిటల్‌లో ఈడీ తనిఖీ

తెలంగాణచౌక్, మార్చి 28: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ జోనల్ హాస్పిటల్‌ను ఆర్టీసీ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రోషాఖాన్ శుక్రవారం తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వివిధ పరికరాలను పరిశీలించారు. హాస్పిటల్‌లో రోగులకు అందిస్తున్న సేవలను మెడికల్ ఆఫీసర్ గిరిసింహారావు ఈడీకి వివరించారు. ఈ సందర్భంగా వేసవిలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తల కరపత్రాన్ని డాక్టర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఇక్కడ డీఆర్ఎం వెంకటేశ్వర్‌రావు, వర్క్ షాపు మేనేజర్ సుగుణాకర్, వైద్యురాలు వసుధ, సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ అధికారికి సన్మానం

ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందనున్న కరీంనగర్ రీజియన్ పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్యను బస్టాండ్ ఆవరణలోని ఈడీ కార్యాలయంలో శుక్రవారం ఈడీ ఖుస్రోషాఖాన్ శాలువాతో సన్మానించారు. పర్సనల్ ఆఫీసర్‌గా చంద్రయ్య అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఈడీ డిప్యూటీ పర్సనల్ మేనేజర్ విలాస్‌రెడ్డి, డీఆర్ఎంలు భూపతిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, డీఎంలు శ్రీనివాస్, విజయమాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఇల్యూమినేట్ -2025 వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పాఠశాల చైర్మన్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు

కమాన్‌చౌరస్తా, మార్చి 28: నగరంలోని జ్యోతినగర్‌లో సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ఇల్యూమినేట్– 2025 (ఏ జర్నీ ఆఫ్ టాలెంట్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్) పేరిట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించి మాట్లాడారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, పిల్లల ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం ఇవ్వడం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా పిల్లలు తాము కోరుకున్న వృత్తిని స్వేచ్ఛగా ఎంచుకోవడంలో తల్లిదండ్రులు ఏ విధంగా మద్దతునివ్వాలి అనే అంశంపై ప్రదర్శించిన స్కిట్, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ వి. కుమారస్వామి, ప్రైమరీ హెచ్ఎం ఆర్. ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి

కలెక్టరేట్, మార్చి 28 : వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, జమియతుల్ ఉలేమా ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ డిమాండ్ చేశారు. అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుతో శుక్రవారం జుమా మసీద్ ఆవరణలో నమాజ్ అనంతరం చేతికి నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలిపారు. పలువురు ముస్లిం మేధావులు, జమియతుల్ ఉలేమా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

31 నుంచి శ్రీమద్ రామాయణ సప్తాహం

కమాన్‌చౌరస్తా, మార్చి 28: ఇస్కాన్ కరీంనగర్ రాధా గోవిందుల బాలాలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 6 వరకు 7 రోజులపాటు ప్రతి రోజు సాయంత్రం 5:30 నుంచి రాత్రి 8:00 గంటల వరకు శ్రీమద్ రామాయణ ప్రవచనాలు నిర్వహిస్తున్నామని నరహరి దాస్ ప్రభు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు డీమార్ట్ పక్కనున్న ఇస్కాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు ఈ సప్తాహంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కరీంనగర్ ఇస్కాన్ భక్త కమిటీ అధ్యక్షుడు కన్న కృష్ణ, డాక్టర్ ఎల్ రాజభాస్కర్ రెడ్డి, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. సప్తాహంలో భాగంగా ఏప్రిల్ 5న ఉదయం 10 గంటలకు రామాయణ మహాభారత ఆధారిత భక్తి గీతాలాపన పోటీలు, ఏప్రిల్ 6న సాయంత్రం స్వామి వారికి ప్రసాద వంటకాల పోటీ, రామాయణ పాత్రల వేషధారణ పోటీ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీల్లో అన్ని వయసుల భక్తులు పాల్గొనవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేశ్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, గుండా రాధా కిషన్, ప్రేమానంద తదితర ఇస్కాన్ భక్త బృందం పాల్గొన్నారు.

సొమ్మసిల్లి పడిపోయిన ఉపాధి కూలీ

శంకరపట్నం, మార్చి 28: చింతగుట్ట గ్రామంలో ఉపాధి పనులకు వెళ్లిన సిరిసిల్ల గణపతి అనే ఉపాధి కూలీ సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే తోటి సిబ్బంది చింతగుట్ట నుంచి తాడికల్ వరకు ఆటోలో తరలించారు. అక్కడి నుంచి 108 వాహన సిబ్బంది అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తీసుకువెళ్లారు. అక్కడ సాయంత్రం వరకు చికిత్స అందించగా కోలుకున్నట్లు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వచ్చినట్లు చెప్పారు. కాగా, గణపతి ఉదయం బీపీ మాత్ర వేసుకోకుండా పనులకు రావడం వల్లే కళ్లు తిరిగినట్లు తెలిసిందన్నారు.

ముగిసిన జాతీయ సదస్సు

హుజూరాబాద్ టౌన్, మార్చి 28: విద్యావిధానం, భారతీయ జ్ఞానపరంపర ఏకీకరణ– ఆవిష్కరణలు, వ్యవస్థాపకత అంశాలపై పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు ముగింపు సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ ఆనంద్ కిశోర్ మాట్లాడుతూ.. సంప్రదాయ విజ్ఞానాన్ని నేర్చుకుంటూ, ఆధునిక నైపుణ్యాలు అలవర్చుకున్నప్పుడే వికసిత భారత దేశం ఆవిష్కృతమవుతుందని తెలిపారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు అయిత శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లారెడ్డి, అధ్యాపకులు, పాల్గొన్నారు.